RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించాలి

## ట్రంప్‌ని కోరనున్న భారత అమెరికన్లు

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** హిందువులతో పాటు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని భారతీయ అమెరికన్లు కోరుతున్నారు. ఈ మేరకు బంగ్లాదేశ్‌పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు చర్యలు తీసుకోవాలని వచ్చే ఏడాది ఏర్పాటు కాబోతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌ని, యూఎస్ కాంగ్రెస్‌ని సంప్రదించడానికి భారతీయ అమెరికన్లు కృషి చేస్తున్నారు. బంగ్లాదేశ్‌పై ఇటీవల డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంలో హిందువులపై జరిగిన దాడుల్ని ఖండించారు. దీపావళి సందర్భంగా అక్కడ భారతీయ కమ్యూనిటీ సమావేశానికి హాజరైన ట్రంప్ బంగ్లాదేశ్ తీరును ఎండగట్టారు. హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి బంగ్లాదేశ్‌కి వ్యతిరేకంగా ట్రంప్ వ్యవహరిస్తారనే భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు విషయంలో పరిస్థితి మెరుగుపడకుంటే ఆర్థిక ఆంక్షలను పరిశీలించే ధైర్యమున్న వ్యక్తి ట్రంప్ అని ఆయన అన్నారు." వారి వ్యాపారంలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర ఎగుమతులు నిలిచిపోతే, బంగ్లాదేశ్ ప్రజలు ఏం తింటారు..? మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కేవలం సైన్యంచే నియంత్రించబడుతోంది. అతను కేవలం కీలు బొమ్మ. దేశాన్ని నియంత్రించేది సైన్యమే" అని బరాయ్ అన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే



**సిద్దిపేట అర్బన్-ప్రభాత సూర్యుడు:** తండాలను గ్రామపంచాయతీలుగా చేసి గిరిజనుల అభివృద్ధి కోసం కెసిఆర్ కృషి చేస్తే. ఫార్మాసిటీ కంపెనీ పేరు మీద గిరిజనుల భూములు లాక్కొని తమ కుటుంబ సభ్యులకు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీర నాయక్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గిరిజన నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గం లగిచర్ల గ్రామంలోని గిరిజనుల భూములను ఫార్మాసిటీ కంపెనీ కోసం ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి అన్యాయంగా లాక్కోవాలని చూస్తున్నారని ఆరోపించారు. తమ భూములను కంపెనీకి ఇవ్వడం ఇష్టం లేక ఎదురు తిరిగిన బంజారాలను అర్ధరాత్రి అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అలాగే అరెస్టులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమ మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇప్పటికైనా భూములు కోల్పోతున్న గిరిజనులతో చర్చించి వారిని ఒప్పించి భూములు తీసుకోవాలి కానీ దౌర్జన్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమపై దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నా కావాలని అరెస్టులు చేయడం, ఇబ్బందులకు గురి చేయడం చేస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిగి ఉన్న రెండువేల ఎకరాలలో ఏదో ఒక మూల ఫార్మాసిటీ కంపెనీ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు బాలు నాయక్, బండి శ్రీకాంత్ ఎరుకల, సీతారాం నాయక్, రాజేష్ పలువురు పాల్గొన్నారు.

# పేరువంచ గ్రామ పంచాయితీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులకు పట్టాలు ఇప్పించండి



**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ లో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్ళకు ఇప్పటి వరకు లబ్ధిదారులకు పట్టాలు లేక ఎప్పుడు ఏమి జరుగుతుంది అని తెలియక లబ్ధిదారు లలో ఆందోళన. త్రాగు మరియు నిరువధికంగా వాడుక నీరు అందించడం లో వడిదుడుకులు ఎదురు కొంటున్న లబ్ధిదారులు కు సరియైన నీటి వసతి అనగా త్రాగు నీటి బోరు ని మంజూరు చేయించి డబుల్ బెడ్ రూమ్ కాలనీ కి ఒక చేతి పంపు ని వేయించి త్రాగు నీటి కొరత తీర్చాలని అక్కడ నివాసులు కోరినారు. అలాగే వాడుక నీటిని అంతరాయం లేకుండా విడతలు వారీగా అందించే విధాముగా చూడాలనికోరినారు. అలాగే ఆర్ అండ్ బి రోడ్డు నుండి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పడమర బాగం వరకు మెయిన్ రోడ్డు ను సీసీ రోడ్డు మంజూరు కి కృషి చెయ్యాలి మట్టిరోడ్డు మార్గాలు సరిగా లేక వాహనం దారులు ముసలి వారు పిల్లలు అసౌకర్యాలకు గురి అవుతున్నట్లు తెలియచేసారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సందర్శించిన సమయం లో లబ్ధిదారులకు ఇచ్చిన హామీలు నేరవెర్చి ఆచరణ లోకి తీసుకోని వచ్చే విధంగా కృషి చెయ్యాలని లబ్ధిదారులు గుర్తుకు చేసారు. ముందుగా ఇళ్ళ పట్టాలు మంజూరు చేసి ప్రతి ఒక్క లబ్ధిదారులకి అందించాలని, అలాగె త్రాగు నీటి కి చేతి పంపు వేయించాలని నివాసులు కోరుకుంటున్నారు.



# కల్లూరు గ్రామ ప్రజా సౌకర్యానికి వెంటనే స్పందిస్తున్న మేజరు పంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరావు

## అభినందించిన కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** మధిర రోడ్‌లో ప్రయాణికులకు ప్రమాద భరితంగా ఉన్న మ్యాన్ హెూల్ సమస్యను చరవాణి ద్వారా తెలియజేస్తే వెంటనే స్పందించి మ్యాన్ హెూల్ సమస్యను పరిష్కరించిన కల్లూరు గ్రామపంచాయతీ ఈ ఓ ని అభినందించిన కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బోయిన దుర్గాప్రసాద్ , మాజీ ఎంపీటీసీ మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, మాజీ వార్డ్ మెంబర్ షేక్ అఫ్రోజ్, మేకల ప్రసాద్ , ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు , గద్దల వెంకటేశ్వర్లు ,షేక్ యాకోబియా తదితరులు కలిసి అభినందించారు.

# సంగారెడ్డి గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి

## ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు



**సంగారెడ్డి, నవంబర్ 16 (ప్రభాత సూర్యుడు):** ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో చోటుచేసుకుంది. సంగారెడ్డి గురుకుల పాఠశాలలో స్వాతి అనే విద్యార్థిని 9వ తరగతి చదువుకుంటుంది. స్వాతి స్వస్థలం లింగంపల్లి. అయితే ఇవాళ ఉదయం గదిలో నుంచి స్వాతి ఎంతకు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి విద్యార్థులు గురుకుల సిబ్బందికి తెలియజేశారు. దీంతో సిబ్బంది వచ్చి చూడగా స్వాతి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. దీంతో గురుకుల సిబ్బంది, వెంటనే పోలీసులకు, స్వాతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి కుటుంబ సభ్యులు, పోలీసులు చేరుకున్నారు. స్వాతి మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. స్వాతి మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకోలేదని, చంపేశారని ఆరోపించారు. స్వాతి కుటుంబ సభ్యులకు పోలీసులు ఆందోళన విరమించాలని కోరగా న్యాయం జరిగేంత వరకు స్వాతి మృత దేహాన్ని కదలించేది లేదని తేల్చి చెప్పారు.ఈ ఘటనపై సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య మాట్లాడుతూ.. గురుకులంలో ఉదయం ఆరు గంటలకు విద్యార్థిని ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందని అన్నారు. ఘటన సమయంలో హాస్టల్ వార్డెన్ లేదనే విషయం విద్యార్థులు చెబుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థిని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని, స్వాతి ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. విద్యార్థిని కొంచం డిప్రెషన్ లో ఉన్నట్టు తెలుస్తోందన్నారు. విద్యార్థిని మృతి కేసు నమోదు చేసి, విచారణ చేస్తున్నామన్నారు. స్వాతి గదిలో వెళ్లి ఉరి వేసుకుంది.. అయితే ఆ సమయంలో తోటి విద్యార్థినులు ఎక్కడ వున్నారనే దానిపై ఆరా తీస్తునారు. హాస్టల్ వార్డెన్ లేదని విద్యార్థినిలు తెలిపారు.. అయితే వార్డెన్ గురుకుల బాధ్యతలు ఎవరికి అప్పగించారు? అనే దానిపై ఆరా తీస్తున్నారు.



# రాష్ట్రస్థాయిలో, సాహిత్య పోటీలలో గెలుపొందిన రామంచ విద్యార్థులు

**సిద్దిపేట-ప్రభాత సూర్యుడు:** తెలంగాణ సారస్వత పరిషత్ వారు. నిర్వహించిన వివిధ రాష్ట్రస్థాయి సాహిత్య పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు. దేవులపల్లి రామానుజరావు కళామందిరం హైదరాబాదులో విద్యార్థులను ఘనంగా సన్మానించి, బహుమతులతో పాటు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ అవార్డులను అందుకోవడం జరిగింది. అవార్డులు అందుకున్న వారిలో. విద్యార్థినిలు. ఆర్ సిరివలిక, ప్రథమ బహుమతి, ద్వితీయ నగదు బహుమతి పొందిన. పి వర్షిని, ఏకపాత్రాభినయంలో పద్య రచనలో కే గాయత్రి, కథలలో గెలిచిన విద్యార్థిని ఈ నవీన, వచన కవితలు ప్రోత్సాహక బహుమతి పొందిన. కే మైత్రి లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు సత్తవ్వ, ఉపాధ్యాయులు, భాస్కర్, మల్లయ్య, నరేందర్, గంగాభవాని, ఎల్వి శ్రీనివాస్, తిరుమల, పి.టి. సంతోషి, జమున రాణి. పాల్గొన్నారు విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించిన.ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను,విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు ప్రజాప్రతినిధులు. హర్షం వ్యక్తం చేశారు.



# బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.15 వేలు విరాళం అందజేసిన కంచర్ల సత్య బాబు

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన విద్యావంతులు కంచర్ల సత్య బాబు వారి తండ్రిగారైన కంచర్ల రాములు గారి జ్ఞాపకార్థం పాఠశాలకు 15 వేల రూపాయల విలువగల సౌండ్ బాక్సులు, మైక్ స్టాండ్,లను ప్రధానోపాధ్యాయులు, చిలుకూరు మండల ఎంఈఓ గురవయ్య గారికి పాఠశాలలో ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇటువంటి దాతల ప్రోత్సాహం వలన సకల సౌకర్యాలు సమకూర్చబడి అవి పిల్లల పురోగతికి ఎంతో దోహదం అవుతాయని తెలియజేశారు. దాదా కంచర్ల సత్యబాబు గారు మాట్లాడుతూ ఇవే కాక ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలలో10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు ప్రోత్సాహకముగా ఇస్తానని తెలియజేశారు. అనంతరం కంచర్ల సత్యబాబు గారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, వీరబాబు, శౌరి, ఆర్ ఏ లాల్ మహమ్మద్, ఓ ఎస్ రాజ్యం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డుపై తనకు దొరికిన పర్సును పోలీస్ స్టేషన్లో ఏఎస్సైకి అందజేసి నిజాయితీని చాటుకున్న పేపర్ ఏజెంట్

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** మండలంలోని నారాయణపురం గ్రామంలో వరి కోత యంత్రం డ్రైవర్ గా పని చేస్తున్న జానోత్ రవి హుజూర్నగర్ వెళ్తూ సీతారాంపురం వద్ద తన పర్సును పోగొట్టుకున్నాడు. చిలుకూరు గ్రామానికి చెందిన కందుకూరి శ్రీనివాసరావు(పేపర్ ఏజెంట్) కు దొరకగా పర్సులో ఉన్న అడ్రస్ ప్రకారం బాధితునికి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సమక్షంలో పర్సును అప్పగించారు. పర్సులో 6000 ల రూపాయల నగదు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఏటీఎం కార్డులు ఉన్నాయి. ఈ సందర్భంగా పేపర్ ఏజెంట్ శ్రీనివాస రావును పోలీసులు అభినందించారు.

